

# పైడయ్యదరిద్రదేవత

[గమళ్ళవారి పాకాలమ్మ ఇచ్చే కల్లుదొప్ప పాటుపడే గునపానికంటుతే ఏమౌతుంది?....ఈ చిన్నకథ చదవండి.]

అక్కడికి నాలుగైదు సంవత్సరాలనుంచి పెద్ద గోదావరి, అంటే, వంతెనకు దిగువ ఆనకట్టు కెగువనున్న విశాలమైన నీటిప్రవాహము వరద రోజుల్లో కొత్తదారిపట్టి తూర్పుతట్టు కోస్తా నట్టేట పెద్దపెద్ద ఇసకమేటలు వేయడం రివాజు అయిపోయింది. ఉదకు నిరుడు అక్కట్టుతోట కెదురుగుండావున్న పోతగట్టు తెగ్గొట్టుకు పక్కనున్న మాలగూడెమ్మీద పడిపోతుందా అన్నంత అలజడి కలగజేసింది. కాని ఆ ఒకసిమ్మట్టు తప్పింది. 'ఈ గోతను పుచ్చుకుపోస్తే మేమెక్కడ వేసేకుంటుందా' అని అప్పట్లో ఆలోచిస్తే ఎక్కడ వేసి వుంటుందో ఎవరూ చెప్పలేకపోయినారు కాని గోదావరిలోత ప్రారంభించే నరికి కాకినాడ కాలవమొగ ధవళేశ్వరం దగ్గరది పూర్తిగా కప్పడిపోయింది. పడవలకు దారిలేదు. చేలకు నీరులేదు. లక్షరూపాయలకుపైగా అవుతుంది ఆ ఇసక తవ్వ అని పెద్దపెద్ద ఎంజినీర్లు అంచనావేసి టెండర్లు పిల్చి కంట్రాక్టరు కిచ్చి తవ్వ 1934 తొలకరింపుండా పూర్తి కావాలన్నారు. కంట్రాక్టరు క్రిందా మీదా పడి జల్లిసీమనుండి సింహాచలంవరకూ వున్న కూలీలను అయిదారువేల మందికి కుంట 1-కి మూడు నాలు కూలిస్తానని లేవదీసుకువచ్చి ధవళేశ్వరమంతా కూలీలమయంచేసి పారేశాడు. ఒక్క అయిదార్నెల్లా.

1934 మే నెల వచ్చింది. ఇసకతవ్వ ఆఖరయింది. ఇక రాయిపరవడం తరువాయి. ఆపని బంటావాళ్ళది కాదు. అంచేత ఆనాటి తెల్లవాళ్ళగట్ల బంటావాళ్ళంతా మళ్ళోచోట పనిమాదుకోవడానికై పోవాలని అనుకొంటూవున్నారు.

అపరాహ్ణం రెండుగంటలప్పుడు. ఎండ తీవ్రంగా గాస్తూవుండి. బంగనబయలున ఆ కూలీలు ఏలాపడితే ఆలా అడ్డదిడ్డంగా వేసికొన్నవి తాటాకువి-ఆకొమ్మల్ని వీధిలో నిలిపేటప్పుడు వేసే పాకలాంటి నమూనాను వేయబడ్డవి - ఇళ్ళు మన్నాడు ఖాళీ. 'ఆ కూలివాళ్ళంతా వెళ్ళిపోతారు, ఆడవాళ్ళు, మగవాళ్ళు, పిల్లలుఅంతా వెళ్ళిపోతారు. ఊరు చిన్నబోతుంది' అనుకొంటున్నారు కొందరుకొందరు గ్రామస్థులు చెట్లక్రిందకూర్చొని— కాదుమరీ—ఊరికి జనసంఖ్య ఎక్కువగా ఉండడం ఒకటిరెండు అందులోనూ పనిపాటలుచేసికొనే పాటకపు జనం పొరుగూరువాళ్ళు చాలామంది వచ్చివుంటే అదో విశేషం కాదా. ఎక్కడెక్కడి ఆడవాళ్ళు ఎక్కడెక్కడి మగవాళ్ళు ఒకళ్ళమొగాలొకళ్ళంతక్రితం ఎరుగుండని వాళ్ళంతా ఊళ్ళోవాళ్ళతో ఏకమైపోయి అక్కడకైదార్నెల్లనుంచి కలిసిమెలిసి తిరుగుతూ చటక్కున ఓ తెల్లవాళ్ళగట్ల - కేనంతా డేరాలువిడిచిపెట్టి

వెళ్ళిపోయినట్టు - వెళ్ళిపోవడం అంటే అందలికీ అదో కించగా ఉండకమానదు. వాళ్ళకోపమని నిజంగా కొన్నికొన్ని, కొత్తకొత్త మిఠాయిదుకాణాలు, కొన్నికొన్ని కొత్తకొత్త కల్లంగళ్ళు, కొన్నికొన్ని కొత్త భజనమందిరాలు, కూడా బయలుదేరినవి. అన్నీకూడా మర్నాడునుంచి ఎత్తిపెట్టివేయవలసిందే. నూతిదగ్గఱ నీళ్ళతోడేకోట వాళ్ళమూలంగా 60, 70, కుండలు ఉత్తవి ఎప్పుడూ వంతులు తెగక తోడుకోడానికి చోటులేక వుండిపోతూవుండేవి. మర్నాటినుంచి ఆ సందడీఅంతా చెల్లు.

ఆటువంటి పరిస్థితిలో పైడయ్యగాడనే బంటా వాడు ఎక్కడికో పోవాలనుకుంటూవున్నాడు. పోవాలనుకుంటూ గుడిసె యీవలకువచ్చి ఆకాశంకేసి చూచేడు. 'ఓరబాబ్బో! ఏంఎండ! మండుకుపోతూందే!' అనుకొన్నాడు. గుడిసె యీవలవున్న తన గునపంమీద చెయ్యివేసి చూచేడు. 'ఓరమ్మో! చుఱ్ఱుమంటోన్నాది, కొలిమిలో ఎఱ్ఱనుడ్డావానికి మల్లే: ఊఁ' అనుకొన్నాడు.

"ఎన్నాళ్ళుపాటడ్డ యీగునపమేమిగులు
ఎందుకుర యీజన్న మోరన్నా!
కంటరాక్టరు మేడ కలక టేరు ఓడ
కట్టుకుని ఎంచక్క సౌఖ్యపడుతూవుంటే
ముందూరు ఏదంటు మోసపోయేమనకు
ఎందుకుర యీ జన్న మోరన్నా!"

అని పాడుతూ దిక్కులు చూచేడు.

గవళ్ళోరి అడపడుచు పాశాలమ్మ కుఱ్ఱగుంట పదారేళ్ళది-అకుబోడు కాళ్ళను, ఈడిముంత చేతను- ఆపాట విని వినకో వాసను 'పయిడయ్య బావా! తెల్లాఱగట్ల వెళ్ళిపోతారు కామోసు.' అంది. పయిడయ్య చూచేడు కన్నెత్తి. తనబిన్నా తానా మఱచిపోయినాడు.

"ఎండసెగలూ చెఱుగుతున్నా
ఈడిముంతకు వేడిలేదు :
కల్లుముంతకు కాక లేదు :
గవల్లోరి పాశాలమ్మ
కళ్ళచలవకు తిరుగు లేదు."

అని పదమ్మార్చి గట్టిగాపాడి 'వెళ్ళమంయు నీక్కడ మడ్డే వెకతాళో మఱదలా!' అన్నాడు. 'అయితే నివ్వొచ్చేదాకా కూసుంటాను చప్పునరా!' అంది.

గవళ్ళపాశాలమ్మ ఊరికి దూరంగా తూర్పుగావున్న ఓతాళ్ళమునుగులో జారబడిపోయింది. ఓఘడియ అటూఇటూ పయిడయ్య చూచేడు. ఆకాశం పడమటవైపు బొబ్బర్లంక ఆకాయల ఉలిమినట్టు వినవచ్చింది వాడికి. 'ఓరదొయ్యో, ఉఱుములోస్తాంది ఆకాశం.' అని ఏటిగట్టెక్కి చూచేడు. మతోనిమిషానికి దూరాన్నే ఇసక లేస్తోంది రంయిమంటూ — మేఘాలు, నాటకరంగమ్మీద తెరలు పైనుంచి కిందకొంత గబగబా దిగజారతారో అంతగబగబా అవి క్రిందనుంచి పైకి వన్నెవన్నెల్లో లేచిపోయినాయి. లేచిపోయి క్రమేణా ధూమ్రవర్ణంలోంచి నల్లనల్లగా మాత్రకాటుక నల్లనై చల్లని గాలితో ప్రాకిపోయినాయి. గోదావరి నీరంతా ఓవైపు ఆకుపచ్చనచాయగా మారిపోయింది, రెండోతట్టు కొంతసేపు ఉత్తరపుదెస సూర్యకాంతిని ప్రతిఫలించి అట్టే అదికూడా మాయంచేసివేసింది. అంతా ప్రళయమే ఘుమ్ఘుమ్ఘూ మారుతమయమై పోయి కళ్ళల్లో ఇసకా, దుమ్మూ కొట్టడం ప్రారంభించింది. పయిడయ్య వెనక్కి తిరిగి మళ్ళీ వూళ్ళో పడేసరికి వెనకనుంచి ఎదో పెనుభూతంచెయ్యెట్టి తోస్తూ వున్నట్టు పెద్దగాలి రింపురింపు కొట్టసాగింది. పయిడయ్య తనగుడిసె చెంతకు వచ్చేసరికి గుడిసెమీదవి ఆకులైదారగిరిపోయినయి. ఉన్న నాలుగాకులుమీద అంతంత చినుకు టపటపా పడుతూవుంది. వడగళ్ళు కూడానేమో అని అనుకొన్నారు కొందఱు. ఇంకా మేఘం కమ్ముకుపోతూవుంది. చీకటి అయోమయం అయిపోయింది. ఇళ్ళల్లో దీపాలుపెడితే ఉండడంలేదు. తలుపులు ధమధమ కొట్టుకోవడం మొదలుపెట్టి కొన్నికొన్ని వాటంతటవే చిలకలుపడిపోయి సద్దణగిపోసాగినయి. సావిళ్ళు బూజుతో, రోడ్డుమట్టితో నిండిపోయినాయి. రంయిని ఆకాశం మెఱుస్తూ డబడబా ఉఱ

మిత్రే ఒకమూల కొడిగిపోయి అమ్మమ్మలు 'అర్జునః ఫల్గుణః పార్థివః' అంటూవుంటే కుర్రవాళ్ళు దానితో దీనితో ఉలికిపడిపోవడం నాలుగైదుసార్లు జరిగింది. మోటర్లకోసమని వేసిన టిన్ రేకుషెడ్లు ఎగిరిపోయి మోటారుకార్లు తడిసిపోయినయి. కొబ్బరాకు మట్టలూ బొబ్బాబసీ గొట్టాలు ఎగిరిఎగిరి సరిగా పైడుకాల్వలలో పడి నీటిప్రవాహాలకు అడ్డుకుని నీరంతా రోడ్లు ముంచేసేట్టు చేసిచేసినయి. ఇక పడిపోయిన దడులకు, కూలిపోయిన గోడలకు, ఎగిరిపోయిన బళ్ళగూళ్ళకు, పరుగులెత్తిన పశువులకు లెక్కలేదు. ఒక్కనిమిషంలో తారుమారైపోయింది ప్రకృతి. ఒక గంట క్రితం ఎంత ఎండ అనిపించిందో గంట అయినతరవాత అంత చలి అనిపించ సాగింది.

కూలీలంతా తడుగుడిసెలమీద ఆకు తెగిపోయిన కొద్దీ ఇక గుడిసెల్లోవున్నా వొకటే ఈవల నించున్నా వొకటే అని ఎంచుకొన్నవారై యివలనవచ్చి "అరె! కూళ్ళవందుకు ఒకకునుకుతీసి వెళ్ళిపోదాం అనుకుంటూంటే యింతలోకే ముంచుకొచ్చింది ముందా గాలి దుమారం." అని ఒకళ్ళకేసి వొకళ్ళు ఒకొక్కమాటు చూచుకుంటూ అందఱూ ఆకలినీ ఆకాశంకేసి చూడసాగేరు. వాన ఆగేఎత్తుగాని గాలి మాత్రే మాత్రంగాని ఓపించడంలేదు. పయిడయ్యకూడా అందఱితో ఇవతలకువచ్చి "ఏంటర్రా! అలాభరకాయిస్తారు. మన కేముందని? గునపాలు బుట్టాన్ని వేసికొని ఏ చత్రపుసందకో పోదాం నడుండి' అన్నాడు. 'నీకేం చెబుతావు—పిల్లలు గలాళ్ళం, పెళ్ళాలు గలాళ్ళము మేం నీలాగు ఇష్టైరేదిపోలేం' అన్నాడు బసవయ్య అనే మతోకంటూవాడు. 'అయితే మీరు నిరానించుకురాండి. నేపోతా'నన్నాడు పయిడయ్య. అని తన గునపం బుట్టాన్ని పెట్టుకొని 'ఓసి! దీన్ని తగలెయ్య. ఇట్టామైపోయింది ఈ కాన్నెపట్లో' అని అనుకొంటూ తడిసిపోయి గోచీతోనే నడవసాగేడు— 'ఉండరా! నేమూవస్తాం' అని కొందఱు కోడికూసీలు అంటూవున్నాగానీ—బసవయ్య 'వాడి చూపువేఱు. పోనియ్యండి గాడిదకొడుకుని' అని సణుక్కున్నాడు, కుట్టుగాచూసేడు పయిడయ్యకేసి. పయిడయ్య కీన్నీ వినిపించుకోలేదు. తిన్నంగా తాళ్ళమునుగులోకి పయిడయ్య వెళ్ళేడు - నత్రప్పంచకూ కాదు, చలి వేంద్ర పంచకూ కాదు.

పయిడయ్య తాళ్ళమునుగులోకి వెళ్ళేతలికి గాలియొక్క ఉధృతం చాలామట్టుకు తగ్గిపోయింది. జీమూతంగా మబ్బులింకా కమ్ముకుపోతూ జోరుగా వాన కురుస్తూవుంది మధ్యమధ్య ఓమాటు ఆగుతూ వచ్చినా. పయిడయ్య ఆ తాడిచెట్టు ఆ తాడిచెట్టు చాటునా మాటునా తాను నిలవడమే కాకుండా తనలాగే ఆ చెట్టు అవల పెనఒదిగి గజళ్ళది తలకోసం మెరుసుచూస్తుందేమోనని చెట్టుచుట్టూ తిరిగేవాడు.

క్రమంగా వానతగ్గింది. ఒక్కసారిగా పడమట దిక్కంచు తెలిపియిచ్చిందేమో గభిమని తాటిచెట్ల మీదకు ఈరెండ పక్షి వ్రాలినట్లు వ్రాలింది. 'ఇంకా ప్రొద్దుకూకలే'దనుకున్నాడు పయిడయ్య. ఆఖరుసారి ఆకాశాన్నంతా కౌగిలించుకు మరీ వెళ్ళిపోదామని సూర్యు డనుకొన్నట్టుగా ఒక్కసారి ఎఱ్ఱఱ్ఱగా రంగు తూర్పునకంటాకూడా ఎగచూపించి కుంకిపోయినాడు. 'ఓసి! అప్పుడే కుంకిపోయిందే ప్రొద్దు'మనుకున్నాడు పయిడయ్య. పక్షులు—గోరింకలేమిటి, చిలకలేమిటి, కాకులేమిటి, కొంగలేమిటి - అన్నీ కిలాకిలారావాలు చేస్తూ ఇవతలకువస్తూ లోపలకుపోతూ చెట్లశిరాల చుట్టూ తిరుగుతూ పెద్ద సందడిచేశాయి. ఆ సందడి ఎంతో సేపువిన్నాడు పయిడయ్య. ఎక్కడా ఆ సందడిలో పాళాలమ్మ గాజులు చప్పుడు కాలేదు. 'అరే ఈ వానకు గాలికి జడిసిపోయి వెళ్ళిపోయింది లాగుంది! కడసారి దానిచేతికల్లు కాసంత తాగి, ఓమాటుకాగి దానివొళ్ళో ఉయ్యాలలాగి మరీ పోవాలనుకుంటే సాగిందికాదుకందా! దిక్కుమాలిన గాలిదుమారం— 'అయితే నివ్వొచ్చేదాకా కూకుంటాను. చెప్పునిరా' అంది—చెప్పునే వచ్చాను—కూకుందికాదే! నే వచ్చేదాకానా?' అని ఇలా పరిపరివిధాల వగలుపోయినాడు.

తాటిచెట్ల మువ్వలుకేసిచూచినాడు. లొట్టిలన్నీ వేలపడిపోయి కొన్నీ, కిందపడిపోయి కొన్నీ చిన్నబోయి కనిపించేయి. ఓబాము ఏదీమాతో చక తిరిగాడు తిరిగాడు, యిక తిరగలేక ఒకచోట తనబుజాన్ని వున్న గువపం చేలను దిగేసి విశ్రమిద్దామనుకున్నాడు. అనుకొని చతికిలబడ్డాడు, గరపచేలా కాసంత తెలుపిచేలా చూచుకొని.

వామా చతికిలపడేసరికి నడి ఆకాశంకూడా బొల్లిచ్చి చంద్రుణ్ణి వెలిబుచ్చింది. చూచేడు పయిడయ్య పైకి—'వహ్వా!

దివిజల్లు భువికొస్తె
భువికల్లు దివికెళ్ళె'

అని పాడేడు. పాడి తనపాట కమ్రశ్రుతిగా విన్నాడు.

"కల్లుకుండా చుట్టు
కల్లు నురువేనూడు
దివిలోన భువిమీద
మూతికాడే కట్టు
పయిడయ్య బావా!
మూతికాడే కట్టు
పయిడయ్యబావా!"

చుట్టూచూచేడు. గవళ్ళ పాశాలమ్మ ఆ కుత్తుకంట గొంతక్లే వినబడ్డది. జాడకూడా చూపుల్లోపడ్డది. 'ఓ మఅదలా. ఆ కాడ దుప్పతో దొప్పవుంది. నా దొప్ప వుంది తెచ్చిపెట్టు' అన్నాడు గట్టిగా. 'వెన్నెల్లో వెండిదొప్పంటూ పట్టుకొస్తావుంది జవ్వని జవ్వని చేతిలో లొట్టిలేదు. 'లొట్టిలేందే దొప్పెందుకు? పాశాలమ్మా! లొట్టుచ్చుకురా' అన్నాడు పయిడయ్య. జవ్వని దొప్పపారేస్తూ బాగా దగ్గఱకొచ్చి 'లొట్టిలన్నీ పగిలిపోయినయి, ఈయేళ. పయిడయ్యబావా! ఎంతబిట్టు పెడితే అంతబిట్టు' అంది. 'గాలికి నిట్టతాళ్ళన్నీ ఊగిసలాడిపోయి డీడిక్కలుకొట్టుకుంటే కామోను పిల్లా!' అన్నాడు పయిడయ్య. 'అయితేం. వెన్నెలపక్కే—కావు!' అంది జవ్వని. 'వెయ్యడమే కాదు, చందురుడిలో నలుపంతా భాండంగా కనిపిస్తే వలువు చుట్టు తెలుపంతా నురువులాగు పొంగివుంటే

నిన్నందివుచ్చుకోమంటున్నా పాశాలమ్మా!
నీవంది పుచ్చుకు వడ్డిస్తే పాశాలమ్మా!
దొసిటితో నా దొసిటితో
తాగబోతువున్నానే పాశాలమ్మా!
లొట్ట లేస్తువున్నానే పాశాలమ్మా!
లొట్టిలన్నిపోతే నేం పాశాలమ్మా!
దొప్పసితికి పోతేనేం పాశాలమ్మా!

అని రాగాలాపం సేయసాగినాడు. జవ్వని 'అంతి ఎత్తులేను బావా!' అంది. 'నా నడుంపట్టుకో ఎగిరి పోతాం' అన్నాడు పయిడయ్య. 'నా బొమ్మ కుండలు దిగనాగుతాయేమో పయిడయ్యబావా!' అంది జవ్వని. 'నీ మావిళ్ళపి కై పెక్కంటే సేవ్' అన్నాడు పయిడయ్య. ఇలాగ్గా సరాగంమీద సరాగం, సరాసికంమీద సరాసికం ఆడుకుంటూ కిందామీదా పడుతూన్న సోసందులో చంద్రుడు మళ్ళీ మబ్బులలో పడిపోయినాడు. ఆసంగతి తెలియకుండా పయిడయ్య పాశాలమ్మ వళ్ళుమఱచి ఒకళ్ళనొకళ్ళు కౌగిలించుకు నిదరోయినారు.

అర్ధరాత్రి చీకటి గుయ్యారంగా వుండిపోయింది.—వేసంగిలో కురిసినవాన కాబట్టి నేల ఆరిపోయింది. గాలి అవిరిగా బయలు కేరింది. నరదులూ, అసురులూ సంచారం ప్రారంభించేయి. మధ్యమధ్య దేవతలూ దయ్యాలూ కనబడసాగినయి. ఎవరికి? వొళ్ళు తెలిసిన వారికి. ఒళ్ళు తెలియనివాళ్ళకు? ఒక చేనిద్ర

నిద్రపోతూవున్నా నిద్రపోతూ వున్న వాళ్ళను భద్రంగా చూచే దేవత భాగ్యదేవత వుంది, ఆ వనంలో. వాళ్ళ జే పాడు చెయ్యాలనిచూచే దరిద్రదేవతా వుంది ఆ వనంలో.

ఆ యిద్దఱూ సంచారంలో ఆరాత్రి కలుసుకొని ఒకరిప్రతాపం ఒకరితో చెప్పుకుంటూ యీ నిద్ర పోతూవున్న పయిడయ్య పాశాలమ్మగార్ల పడక దగ్గఱకు వచ్చినారు.

ఒకరికి తెలియకుండా ఒకరు, బాగుచేదామని భాగ్యదేవతా, పాడుచేదామని దరిద్రదేవతా పన్నాగాలు పన్నుతూవున్నారు.

దరిద్రదేవత కల్లుదొప్పను తీసుకువచ్చి పాతిగునపానికి కిరీటంగా పెడతానంటుంది. భాగ్యదేవత గునపం పుచ్చుకు కల్లుదొప్పను చీల్చిపారేస్తానంటుంది. ఇద్దరికీ పెద్దకయ్యం ప్రారంభమైంది. కల్లుకొప్పను తగల బండాతీసి ఇనపగునపాన్ని బంగారు ఖడ్గీగాచేదామని భాగ్యదేవత తలంపు. ఏలాగన్నా కల్లుకొప్ప గునపానికి తగిలించి ఇనపగునపాన్ని చీపురుపుల్లగా చేసేదామని దరిద్రదేవత దలపట్టు. ఆ దేవతలయిద్దటి పరస్పరార్భాటానికి కలగనిలేచిన వాళ్ళనుమల్లే పయిడయ్యా, పాశాలమ్మా మేలుకున్నారు. దేవతలిద్దరూ చెరియొక వైపునకు పారిపోయినారు.

పయిడయ్య చుట్టూచూచి 'ఎవరూలేరు' అన్నాడు. 'లేకపోవడమేమిటి? ఇద్దరాడోళ్ళు కజ్జా ఆడుకుంటూవున్నట్టయితేనే' అంది పాశాలమ్మ. 'నీకు అయితే నాకొచ్చిన కల్లాంటికలే వచ్చిందనే' అన్నాడు. 'అది కలే అంటావా?' అంది పాశాలమ్మ. 'కాకపోతే మనుష్యులేరీ?' అన్నాడు పయిడయ్య. పాశాలమ్మ అంది 'అపరేత్రి తిరిగింది. నేనింటికిపోతా.' నంది. పయిడయ్య అన్నాడు 'కోడికూసే వేళ నేనూవెళ్లిపోతా, నీచేతికల్లియేళ సహమూజ్జీచ్చినావుకాదు కందా?' అన్నాడు పయిడయ్య. 'నేనేంచేసేది బావా! గాలి దుమారంవచ్చింది' అంది పాశాలమ్మ. ఒకరిమీదొకరొరిగి ఒదిగి పడిపోయి వీడ్కోలు కొన్నారు. పయిడయ్య నిదరబడ్డాడు. పాశాలమ్మ వెనక్కి చూస్తూ 'ఉంటే తాగిపోతా డీపాడుంకాలం.' అని తనకాళ్ళ ముందున్న కల్లుదొప్పతీసి వాని గునపాన్ని తగిలించి చక్కాపోయింది.

'చేసేసేపని అదేచేసింది.' అంది దరిద్రదేవత. అని అట్టే మంత్రించింది. ఇనపగునపం కర్రముక్క అయిపోయింది. భాగ్యదేవత సిగ్గుపడిపోయి నిష్క్రమించింది. దరిద్రదేవత చంకలు కొట్టుకొంటూ గంతులు వేసింది.

తెల్లవారగట్ల కోడికూసేతలికి పయిడయ్యలేచేడు. చుట్టూచూచి గునపంకోసం వంగున్నాడు. అది కర్రగా వుంది. ఆకర్ర కోకొప్పవుంది. 'ఓరి దీంతగలెయ్య! పాశాలమ్మ కాదులాగుంది. పిశాచం అనుకుంటాను. నా గునపం! నా పనిముట్టు! నా జీవనసాధనం!' అనుకుంటూ ఆకర్ర ఆకొప్ప పుచ్చుకుని తిన్నగా ఊళ్ళోకి గవళ్ళగూడెంలోకి పరుగెత్తేడు.

పరుగెత్తి పాశాలమ్మవున్న యింటితలుపుకొట్టేడు. 'పాశాలమ్మా? పాశాలమ్మా!' అన్నాడు. 'ఓయి వెళ్ళలే పయిడయ్యబావా!' అంది పాశాలమ్మ. 'ఇల్లారా' అన్నాడు పయిడయ్య, 'నన్నింత మోసం చేస్తావా!' అన్నాడు. అని కర్రాదొప్పా చూపించేడు. 'నా గునపం పట్టుకుపోతావ?' అన్నాడు. పాశాలమ్మ అంది 'అలాంటి పాడుమాటలు అన్నావా అంటే నాకాలి ఆకుజోడు దవరాస్తది' అని. సిగ్గుపడిపోయేడు పయిడయ్య. 'బాకీడబ్బులుంటే రామట్టుకోవాలిగాని మోసంగా నాకాడతొంగుని దొంగపని సేస్తావా!' అని అనుకొన్నాడు **లోలో** పయిడయ్య. ఆ ముక్కలు వింది పాశాలమ్మ. 'నీవేం బాకీలేవు బావా! వెళ్ళు, వెళ్ళు.' అంది పాశాలమ్మ. అంటూ తలుపు వేశేసుకుంది 'తోట్లో పరుల్లెళ్ళు వూళ్ళ త్రొక్కుడు తమ్ములంటి సేవు' అంది తలుపుసందులోంచి చూస్తూ.

'కర్రా, దొప్పా పయిడయ్య చేతికొచ్చినయి. మోసంచే మారు' అనుకున్నారు అంతాను. భాగ్యదేవత వొక్కత్తిమాత్రం 'వాడికర్మ వాళ్లేకుడిపింది' అని అనుకుంది. ఎంచేత? తనశాయశక్తులా తంటాలు పడింది, కల్లుదొప్ప పాటుపడే గునపానికంటరాదని. కాని సహవాసదోషం తప్పించడానికి సాధ్యంకాకపోయింది, భాగ్యదేవతకైనాను.

పయిడయ్యకు మళ్ళీ కల్లోసినవాళ్ళూ లేరు కలోసినవాళ్ళూ లేరు - పాపం!

—కవికొండల వేంకటరావు,
బి.ఏ.,బి.యల్.